# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 28 ఏప్రిల్ 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


సీఎం బహిరంగ సభను

## జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** రేగొండ మండల కేంద్రంలో ఈనెల 30 న నిర్వహించను సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మూడు మండలాల స్థాయి కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు అధ్యక్షతన జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు.బిజెపి, బిఅర్ఎస్ పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లిందన్నరు.బిఅర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ చేరిన మాజీ ఎంపీటీసీ గుర్రం సునీత, మండల ఉపాధ్యక్షుడు గుర్రం తిరుపతి, నాయకులు బుర్ర శ్రీనివాస్, బుర్ర రాములు, తదితరులు కాంగ్రెస్ లో చేరగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా, మండల ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో కీర్తిశేషులు కొత్తూరి రామ్ రెడ్డి, మాస్ రాజయ్య స్మారకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు.

## ఆత్మకూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**పరకాల ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** ఆత్మకూరు మండలం పలు గ్రామాలలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపుకై ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సుడిగాలి పర్యటనలతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ముఖ్య నాయకులు కార్యకర్తలకు ప్రజలకు వివరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త కోడలు టైపు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రజల రక్తం పీల్చుకు తింటుందని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని పదేళ్లు వెనుకకు తీసుకెళ్లిందని పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో వర్గ విభేదాలు లేకుండా సమిష్టిగా పనిచేసి వరంగల్ పార్లమెంటు స్థానంలో సుధీర్ కుమార్ ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు .

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై

## కఠిన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



వివరాలు 2లో

# వాకర్స్‌తో వాక్ అండ్ వోట్





**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఉద్యమకారుడిని, నిస్వార్థ సేవకుడిని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ఓటును అభ్యర్థించారు. నగరంలోని వడ్డేపల్లి బండ్‌పై మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి శనివారం ఉదయం ప్రచారంలో పాల్గొన్నారు. వాకర్స్ సమస్యలు వాకబు చేస్తూ ఓటు అభ్యర్థించారు. ప్రజా సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. వరంగల్ నగర అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. అనంతరం స్థానికం గా ఉన్న టీ స్టాల్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న ప్రజలకు టీ పోసి వినూత్నంగా ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పత్తి సంపత్ రెడ్డి, పుల్లయ్య, హరి, రాకేష్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సునీత మహేందర్ రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించండి

**నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం**





**మల్కాజిగిరి, ఏప్రిల్ 27(నినాదం న్యూస్) :** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. పార్లమెంట్ ఎన్నిక లలో భాగంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాల పంపిణీ చేస్తూ, ప్రచారం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆర్ గ్యారంటీల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటు అడగడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో మల్కాజిగిరి మరింత అభివృద్ధి జరగాలంటే చెయ్యి గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, కే చెన్నారెడ్డి, వేముల రాజు, మహేష్, యాది, కృష్ణ, నారాయణరెడ్డి, జాన్, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో సన్మార్గం

**టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** అనుమాస్ పల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం లో రావుల పూజ ఫణీంద్ర గౌడ్ కుటుంబ సభ్యుల తో కలిసి స్వామి వారికీ అభిషేకం, హెూమం, సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దైవ చింతన తో మెలిగితే సన్మార్గన పయనించి ఉత్తమ శిఖరాలకు చేరుకుంటారు అని మానవీయ కోణం ఏర్పడి ఒకరికొకరు చేదోడు వాడోడుగా ఉండి ఈ సమాజం అందరూ కలిసి కట్టుగా ముందుకు వెళ్తారు అని ఎవరు నమ్మిన దైవాన్ని వాళ్ళు పూజించి సన్మార్గం వైపు పయనించి మానవుడు దానవుడుగా జీవించాలి అని శ్రీనివాస్ గౌడ్ కొనియా డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, కేశవులు, నర్సింహా గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభావతి జైన్,ఆయిళ్ళ లక్ష్మమ్మ, రావుల కరుణశ్రీ, గోదా ఉమాదేవి యాదగిరి గౌడ్, సంధ్యా రాణి సురేష్ గౌడ్, శిరీష రాజేష్,లలిత వెంకటయ్య గౌడ్, జ్యోతి, ఫలనీష్ గౌడ్, సుగంధ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన
# డీసీపీ నారాయణరెడ్డి

**మైసిగండిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ రంగస్వామి**



**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** మే 13న జరిగే పార్ల మెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించ డమే లక్ష్యంగా శంషా బాద్ డీసీపీ నారాయణ రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి, శుక్రవారం కడ్తాల్, ఆమన గల్లు మండలాల పరిధిలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరి శీలించారు. కడ్తాల్ మండల పరిధిలోని ఏక్వా యిపల్లి, సాలార్పూర్, మైసిగండి, ఆమన గల్లు మండలంలోని జంగారెడ్డిపల్లి, మంగళ్ పల్లి, ఆమనగల్లు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను షాద్నగర్ ఏసీపీ రంగస్వా మితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ మేరకు ఆయా పోలింగ్ కేంద్రా ల్లో చేపట్టాల్సిన చర్య లపై స్థానిక పోలీసులతో చర్చించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుది ట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు. ఎన్నికల రోజు ఓటర్లు ప్రశాం తమైన వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఎన్నికల వేళ ఎవరైన అక్ర మంగా మద్యం, గంజాయి, డబ్బులు సర ఫరా చేస్తే వారిపై కేసులు నమోదు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలి పారు. కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తన్నీరు శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరైన ఫెడరేషన్ నేతలు.



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట కొలను రాఘవరెడ్డి గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ కుమార్తె వివాహానికి హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, బసవ పున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శి సలీమా, జగదీశ్, ఫెడరేషన్ సభ్యులైన జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీలనేతలు అభిమానులు తదితరులు హాజరై నూతన వధూవరులను అభినందించి శుభాశీస్సులు అందజేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వైద్యాధికారులకు ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గర్భస్థ లింగ నిర్ధారణ చర్యలపై జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్రరావు తో కలిసి జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టాలని లింగ నిర్ధారిత పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేటట్టు చూడాలన్నారు. గైనకాలజిస్టు, రేడియాలజిస్టులు, వైద్యాధి కారులు ద్వారా లింగ నిర్ధారిత నిషేధిత చట్టాలపై అవగాహన కలిగించేందుకు విస్తృతంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మొదటి కాన్పులో ఆడపిల్లలు కలిగిన దంపతుల వివరాలను ఏఎన్ఎం ఆశ వర్కర్ల ద్వారా సేకరించాలని వారికి అవగాహన కల్పించాలని అన్నారు. స్కానింగ్ సెంటర్ లలో ఫామ్ -ఎఫ్ రికార్డుల నిర్వహణ ,ఆన్లైన్ నమోదు, పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతి లేనిదే ఆసుపత్రులలో స్కానింగ్ మిషన్లను కొనడం గాని వినియోగించడం కానీ చేయరాదని పేర్కొన్నారు. లింగ నిర్ధారిత నిషేధిత చట్టంపై అవగాహన అన్ వాంటెడ్ కిట్ వినియోగం వల్ల ఏర్పడే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. చట్టం అమల్లో ఎన్జీవోల పాత్ర ముఖ్యమైనదని, వారిని భాగస్వాములు చేసి ఆడపిల్లల సంఖ్య తగ్గటం వలన సమాజంలో జరిగే పరిణామాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ప్రారంభించాలని జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలల లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని బోర్డులు ఏర్పాటు చేయాలని అనుమానాస్పద ఆసుపత్రులలో తనిఖీ నిర్వహించి వైద్యులకు లింగ నిర్ధారణ పరీక్షల చేస్తే విధించే శిక్షల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, అదనపు వైద్య అధికారి కొమరయ్య, ప్రోగ్రాం అధికారి శ్రీదేవి, డి.ఎస్.పి సంపత్ రావు, డెమో అధికారి శ్రీదేవి, మారి ఎన్జీవో సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలపై హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్

**ఫోర్జరీ పత్రాలతో కాలేజీ అనుమతి పొందారని ఓయూ జాక్ నేత ఫిర్యాదు**

**నాలుగు వారాలలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశం...**



**కోదాడ,ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహకులు ఫోర్జరీ పత్రాలతో అనుమతులు పొందారని , దీనిపై తాను ఢిల్లీ లోని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ , హైదరాబాద్ లోని జె ఎన్ టి యు కి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని కోదాడకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ జేఏసి నాయకుడు డాక్టర్ భట్టు శ్రీహరి రాష్ట్ర హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్ 8843/24 పై హైకోర్టు తీవ్రంగా స్పందించింది . ఫిర్యాదు దారుడు చేసిన ఆరోపణలపై ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ , హైదరాబాద్ లోని జె ఎన్ టి యు లు నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి నాలుగు వారాలలోగా తగు చర్యలు తీసుకోవాలని, అంత వరకు కళాశాలకు ఎటువంటి అనుమతులను పొడగించవద్దని కోర్టు తన ఆదేశాలలో పేర్కొంది . దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి . కోదాడ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇతరుల భూమిని తనదిగా చూపడంతో పాటు , ఆర్డీఓ సంతకాన్ని ఫోర్జరీ చేసి నాలా కన్వర్షన్ సర్టిఫికెట్ పొందినదని దీనిపై చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసి నేత జె ఎన్ టి యు కి ఫిర్యాదు చేసాడు . దీనిపై యూనివర్సిటీ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడంతో వారు లెటర్ నెంబర్ : డిఏఎఫ్ఏ / కిట్స్ - డబ్ల్యుసీ / క్యూయు / కంప్లైంట్/ 2023 తేదీ 04-09-23 న నివేదిక ఇచ్చారు . ఈ నివేదికలో కళాశాల యాజమాన్యం తమదని చెపుతున్న డాక్యుమెంట్ నెంబర్ 9307 / 2007 కు సంబంధించి యాజమాన్యపు హక్కుల పత్రాలతో పాటు , దీనికి ఆర్డీఓ ఇచ్చిన నాలా సర్టిఫికెట్లను సమర్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు . సమాచార హక్కు చట్టం ద్వారా దీనిని సేకరించిన భట్టు శ్రీహరి దీనిపై చర్యలు తీసుకోవాలని ఏఐసీటీయు , జె ఎన్ టి యు లకు 17-02-24 న ఫిర్యాదు చేశాడు . వారు స్పందించకపోవడంతో 18-03-2024 న మరోసారి ఫిర్యాదు చేశాడు . అయినప్పటికీ కనీస చర్యలు తీసుకోకపోవడంతో భట్టు శ్రీహరి రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటీషన్ నెంబర్ 8843/2024 దాఖలు చేశాడు . దీనిపై వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి ఈ నెల 23 న పై ఉత్తర్వులు జారీ చేశారు . ఇప్పటికైనా ఏ ఐ సి టి యు , జె ఎన్ టి యు లు తగు చర్యలు తీసుకోవాలని , అక్రమాలకూ పాల్పడిన కోదాడలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు భట్టు శ్రీహరి కోరారు .

# ప్రైవేటు ఆసుపత్రులు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి

**చింతపల్లి, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)** ప్రైవేటు ఆసుపత్రులు పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా యాజమాన్యం సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని వి.టి .నగర్ లో ఏర్పాటు చేసిన లౌక్య శ్రీ హాస్పిటల్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చిన్న పిల్లల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కేవలం ధనాపేక్షతో కాకుండా పేద ప్రజలకు సేవానిరతి తో వైద్యం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆసుపత్రి లో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన సూచించారు. చిన్నపిల్లల ఆసుపత్రి



అయినందున ఆసుపత్రి నిత్యం పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. చిన్నపిల్లల వైద్యంతోపాటు, మహిళలకు సంబంధించిన వైద్యాలు ఉండడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ లౌక్య లను ఆయన అభినందించారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యం తరెటిపల్లి వెంకటయ్య, జయమ్మ దంపతులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి పి కొండూరు భవాని పవన్ కుమార్,డిసిసి ఉపాధ్యక్షుడు దొ%శీ%తం సంజీవరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, గ్రామ మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సరస్వతీ శత్రుఘ్న రాజు, ఎండి. ఖలీల్, బెదరకోట భాస్కర్, కొప్పోలు అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

# 30న సీఎం సభను విజయవంతం చేయండి

- **ఈ ఎన్నికల్లో ధర్మ వైపు నిలబడి కాంగ్రెస్ కు ఓటెయ్యండి.**
- **జూన్ 4న భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం.**
- **కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.**
- **కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్.**




**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)**
ఈనెల 30న జమ్మికుంటలో నిర్వహించే బహిరంగ సభ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని ఈ సభకు నియోజకవర్గం నుండి భారీగా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభను జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ జూన్ 4న భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేయడానికి మనమందరం కృషి చేయాలని ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్నాయని ప్రజలు ధర్మం వైపు నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆయన అన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ముఖ్యంగా హుజరాబాద్ నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజార్టీని అందించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇల్లు కనబడతాయని ఎక్కడైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయా అని ఆయన అన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి సభకు భారీగా ఏర్పాటు చేస్తున్నామని సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. హుజురాబాద్ హుస్నాబాద్ మానకొండూర్ నియోజకవర్గం నుండి కూడా ప్రజలు భారీ ఎత్తున వస్తున్నారని కాబట్టి ప్రజలందరూ కూడా సమన్వయం పాటించి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేశామని ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోపే ఉచితబస్సు సౌకర్యం మహిళకు కల్పించామని ఆయన తెలిపారు ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చు పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 లోపు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేరుస్తారని ఆయన అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి మీరు చేయలేకపోయారని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే ఇచ్చిన హామీలు చేసి చూపిస్తున్నామని ప్రణవ్ తెలిపారు. రాష్ట్రంలో మార్పు మొదలైందని ఉద్యోగుల్లో మహిళల్లో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని ప్రస్తుతం పార్లమెంటు అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల గురించి మనం ఆలోచించాలి ఒకరేమో ఐదేళ్లు ఎంపీగా ఉండి ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అని బిజెపి అభ్యర్థి బండి సంజయ్ చేసిన అభివృద్ధి చెప్పుకోలేక రాముడి ఫోటోతో ఓట్లు అడగాల్సిన దుస్థితి దేవుడు పేరు మీద ఓట్లు ఆడుకునే పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఇకపై ఎవరైనా కాంగ్రెస్ నేతలపై తప్పుడు మాటలు మాట్లాడితే పరిస్థితులు వేరే రకంగా ఉంటాయని ఆయన అన్నారు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సంస్కారం నేర్చుకొని మాట్లాడితే బాగుంటుందని ప్రణవ్ అన్నారు. ఎవరు ఎన్ని హామీలు ఇచ్చిన తెలంగాణలో 12 నుండి 14 ఎంపీ స్థానాలు గెలువ పోతున్నామని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని ఆయన అన్నారు. చేనేత కార్మికులపై కపట ప్రేమ వలకబోరుస్తున్న కౌశిక్ రెడ్డి మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ఆయన అన్నారు మీరు అధికారంలో ఉన్నప్పుడే నేతన్నల వద్ద ఆ స్టాక్ ఉందని అప్పుడు గుర్తుకు రాలేదా నేత నెల్ల పరిస్థితి అని ఆయన నీ మాటలను నమ్మే పరిస్థితిలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు లేరని అనవసరమైన ప్రచారాలతో నీ ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి వేముల పుష్పలత పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఎర్ర శ్రీనివాస్ సొల్లు బాబు తవుటం రవీందర్ గూడేపు సారంగపాణి మొలుగూరి సదానందం బాలసాని రమేష్ దేశిని ఐలయ్య సదానందం మాజీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరు కిరణ్, గూడూరు స్వామి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు సొల్లు బాబు కొలిపాక శంకర్ సొల్లు దశరథం ఆలేటి సుశీల కడారి తిరుమల సందమల్ల బాబు సందమల్ల నరేష్ మేకల తిరుపతి గంటా కిరణ్ రెడ్డి మల్లీశ్వరి తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కాంగ్రెస్ లో చేరికకు బ్రేక్..!





**మిర్యాలగూడ,ఏప్రిల్ 27(నినాదం న్యూస్):**
మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ శనివారం ఉదయం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఆయన చేరికకు బ్రేక్ పడింది. తిరునగరు భార్గవ్ తోపాటు మరో 12 మంది కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా వారి చేరికను మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు మొదటినుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. కాగా స్థానిక నాయకులు తో కాకుండా ఆయన నేరుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి సమక్షంలో పార్టీలో చేరారు. దాంతో గాంధీభవన్ నుంచి ఆయన చేరికను నిషేధిస్తూ లేక వెలువడింది. నల్లగొండ జిల్లా నేతలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు భార్గవ్ చేరికను తాత్కాలికంగా నిలిపివేయను న్నట్లు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లేఖ విడుదల చేశారు.

**చేరికను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతల సమావేశం**

తిరునగరు భార్గవ్ కాంగ్రెస్ పార్టీలో చేరికను వ్యతిరేకిస్తూ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కార్యాలయంలో సమావేశం అయ్యారు. సమావేశానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొని తిరునగరు భార్గవ్ చేరికను వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ భార్గవ్ చేరికను నిషేధించిన విషయం తెలిసిందే. కాగా స్థానిక నాయకులు భార్గవ్ చేరిక ను వ్యతిరేకించడం, పీసిసి చేరికను నిషేధించడంతో ప్రస్తుతం భార్గవ్ ఆయన అనుచరులు ఏం చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

## మార్నింగ్ వాక్‌లో ఎన్నికల ప్రచారం
# చేపట్టిన డాక్టర్ మల్లు రవి



**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని గెలిపించాలని వాలీబాల్ ప్లేయర్స్ తో వాకర్ తో కరాటే కోచరుతో గ్రౌండ్ లో చిన్న పిల్లలతో ఆడుతూ మరియు నాగర్ కర్నూల్ బస్టాండ్ లో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, డాక్టర్ మల్లు రవి గారితో పాటు నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మోహన్ గౌడ్ గారు, టి పి సి సి సభ్యులు కోలన్ వల్లభ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవంతు రెడ్డి సార్, జడ్చర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంటు ఇంచార్జ్ ఎండి హబీబ్ రెహమాన్ గారు, తెలకపల్లి మాజీ జడ్పిటిసి నారాయణ గౌడ్ గారు 24వ వార్డు కౌన్సిలర్ ఎండి నిజాముద్దీన్, 13వ వార్డు కౌన్సిలర్ కావలి శ్రీనివాసులు, 22 వార్డు సునేంద్రా గారు కౌన్సిలర్లు మార్నింగ్ వాక్ చేపట్టి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు మెట్టు గారు సీనియర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం ఇంతియాజ్ , అయూబ్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనాసి రాములు రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య సార్ గారు, ఏఐసీసీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ తైలీ శ్రీనివాసులు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

## చిన్నారిని ఆశీర్వదించిన
# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



**కేసముద్రం ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం విలేజ్ గ్రామానికి చెందినటువంటి జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి కావ్య శ్రీ ల ప్రథమ పుత్రిక ఆధ్యా రెడ్డి కి నూతన వస్త్ర పల పుష్పాలంకరణ చేయడం జరిగింది ఈ వేడుకలలో ముఖ్యఅతిథులుగా,మహబూబాబాద్ శాసనస భ్యుడు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మహబూబాబాద్ మున్సి పల్ చైర్మన్ పాల్వ రామ్మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఫరీద్, కేసము ద్రం మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ జాటో హరీష్ నాయక్, మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీను, టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు



# ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలి

**ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి.**



**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని లోకసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ ౹రావు సూర్యవంశి అన్నారు. శనివారం ఆయన నల్గొండ పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కేషరాజుపల్లి, తిప్పర్తి, మాడుగుల పల్లి, కుక్కడం, వేములపల్లి తదితర మండలాలు, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలను ,ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడ´లోని లోకసభ ఎన్నికల పంపిణీ రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము తనిఖీ చేశారు.ఆయా పోలింగ్ కేంద్రాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల సందర్భంగా ఎక్కువ పోలింగ్ అయ్యే విధంగా చూడాలని ,ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ చిట్టిలను పంపిణీ చేయాలని, అదే సమయంలో పోలింగ్ తేదీని సైతం తెలియజేయాలని సూచించారు.మిర్యాలగూడ ఆర్డిఓ జి.శ్రీనివాసరావు, తహసిల్దార్ హరిబాబు ,ఆయా మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్...

**కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ చైర్మన్ బార్గవ్..!**



**మిర్యాలగూడ,ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల ముందు బిగ్ షాక్ తగిలింది. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు 12 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారు. చేరిన వారిలో మునిసిపల్ మాజీ చైర్మన్ లు మెరుగు రోషయ్య, తిరునగరు నాగలక్ష్మి, కౌన్సిలర్లు బంటు రమేష్, మాలోతు రాణి, కర్నె ఇందిర, పత్తిపాటి సంజాత, ఉదయ్‌భాస్కర్, సాధికాబేగం, ఉబ్బపెల్లి వెంకమ్మ, అమృతం దుర్గ, దేవకమ్మ, చీదెళ్ల సత్యవతి, మలగం రమేష్, అబ్దుల్ సలీం, బండి శ్రీనివాస్, సైదిరెడ్డి ,మొహమ్మద్ ఖాదర్, పట్టిపాటి నవాబ్, ఉబ్బపల్లి మధు , అమృతం సత్యం, లింగారెడ్డి లు ఉన్నారు.

# అసెంబ్లీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సాధారణ పరిశీలకులు.



**మిర్యాలగూడ,ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల నిర్వహణ దృష్ట్యా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్లోని పోలింగ్ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ, ఏఆర్ఓ,మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావులతో కలిసి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని కొన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు . మాడ్గులపల్లి మండలంలోని పీఎస్.నెం.40, 41, వేములపల్లి మండలంలోని పీఎస్.నెం.35, 37, మిర్యాలగూడ మండలంలోని పీఎస్.నెం.116, 122 (మీనా ఇంజినీరింగ్ కళాశాల) దామరచర్ల మండలంలోని రాళ్ళవాగుతండ గ్రామం పీఎస్.నెం. 208 లను పరిశీలించారు. వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం వద్ద ఏర్పాటు చేయబడిన ఎస్ ఎస్ టీ , చెక్‌పోస్టు ను పరిశీలించారు. మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి, మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయబడిన స్ట్రాంగ్ రూమ్‌ను డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు.

# ఘనంగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు.పార్టీ వ్యవస్థాపక సభ్యులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు.భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన లక్ష్యాన్ని ముద్దాడామని,పదేండ్లు తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని,తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనకు కృషి చేశామని, బీఆర్ఎస్ పార్టీ, శ్రేణుల శ్వాస, ధ్యాస తెలంగాణమే, ప్రజల తరపున పోరాడుతాం. పోరాట యోధుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.23 ఏండ్ల పార్టీ ప్రస్థానం ఎన్నో ఎత్తుపల్లాలను చూసిందని, ప్రజల మెచ్చిన మహానాయకుడు కేసీఆర్.బీఆర్ఎస్ పార్టీకి బలం కార్యకర్తలే, ఉద్యమంలో అన్ని వర్గాలు అండగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, మాజీ కుడా చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రైనీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సేవలు అభినందనీయమని, తన శిక్షణాకాలంలో అంకితభావంతో పనిచేశారని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఉమా శంకర్ ప్రసాద్ శిక్షణ ముగిసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ గా ఉమా శంకర్ ప్రసాద్ అన్ని శాఖల అధికారులతో కలిసి మెలిసి పనిచేసి వారి నుంచి ఆయా శాఖల పనితీరును క్షుణ్ణంగా తెలుసుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మంచి అధికారిగా గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రతి టాస్క్ ఎంతో అంకితభావంతో పకడ్బందీగా నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ తన శిక్షణ కాలంలో జిల్లా కలెక్టర్ తో పాటు, అన్ని శాఖల అధికారుల సహకారం చాలా అనుభవాలు నిచ్చినట్లు పేర్కొన్నారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలు మున్ముందు తనకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ను శాలువాలు, జ్ఞాపికలతో కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శామ్యూల్, సిపిఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాకారి మధుసూదన్ బిసి సంక్షేమ అధికారి శైలజ, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిపిఆర్ఓ శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి. అవినాష్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన

**సందర్శించిన లోక సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి**





**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 27(నినాదం న్యూస్):** ఓటు హక్కుపై కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను నల్గొండ పార్లమెంటు సాధారణ ఎన్నికల పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్‌కుమార్ మానిక్‌రావ్ సూర్యవంశీ శనివారం ఉదయం సందర్శించారు.ఎన్నికల ప్రస్తానంతో పాటు, ఓటరు గైడ్ పై సిబిసి ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ఆయన ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఓటర్లలో చైతన్యం కోసం ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ లు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్క ఓటరు తమ హక్కును ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.స్వీప్ కార్యక్రమం కింద మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, స్వీప్ నోడల్ అధికారి ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సమాచార, ప్రచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, సీబీసీ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటి అధికారి కోటేశ్వర రావు, ఐకేపీ డీపీఎం అరుణ్ కుమార్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్, లైబ్రేరియన్ రాజారాం, భోదన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టీడీపి ప్రధాన కార్యదర్శి సుందర్ వెంకన్న



**కేసముద్రం ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, మండల పార్టీ అద్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆద్వర్యంలో టీడీపి ప్రధాన కార్యదర్శి సుందర్ వెంకన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్ )**
జిల్లాలో గంజాయి రవాణాని పూర్తిగా నివారించడానికి జిల్లా ఎస్పీ గారు ఒకరోజు అనగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి శనివారం సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులు మరియు గంజాయి కేసులో దొరికిన వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించడం దీనిలో భాగంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...గౌరవ డిజిపి మరియు నార్త్ జోన్ ఐజి గారి ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయిని పూర్తిగా నివారించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. దీనికిగాను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో అనుమానం వచ్చిన ప్రదేశాలలో ప్రత్యేక హెూదా నిర్వహించడం జరిగింది.దీనికోసం వెహికల్ చెకింగ్ మరియు ట్రైన్ చెకింగ్ మరియు సస్పెక్ట్ ప్లేసెస్ మరియు పాత నేరస్తుల ఇండ్లను సోదా చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేయడం జరిగింది.వెహికల్ చెకింగ్ ను మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది అవి

1. వన్జీరి చెక్పోస్ట్
2. సిర్పూర్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు చెక్పోస్ట్
3. శివాజీ చౌక్ చింతలమానపల్లి పిఎస్ చెక్పోస్ట్

ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా ట్రైన్ చెకింగ్ కోసం రెండు చెక్పోస్ట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగింది అవి

1. కాగాజ్ నగర్ రైల్వే స్టేషన్
2. సిర్పూర్ రైల్వే స్టేషన్

వీటితో పాటుగా అనుమానాస్పద స్థలాలు మరియు పాత నేరస్తుల ఇండ్లలో సోదాలు చేయడానికి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అవి

1. కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాగజ్నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ గారు
2. ఇస్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కాగజ్నగర్ రూరల్ సిఐ మరియు ఎస్సై ఇస్గాం గారు
3. పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పెంచికల్పేట్ గారు
4. దహేగాం పోలీస్ స్టేషన్ పరిధిలో దహేగం ఎస్ఐ గారు
5. కాగజ్నగర్ రూరల్ పరిధిలో ఎస్సై కాగజ్నగర్ రూరల్

ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి సోదాలు నిర్వహించడం జరిగింది.

ఈ సోదాలలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 7 కేసులలో 11 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఈ 6 కేసులలో 3.112 కేజీ గంజాయి దీని విలువ 77050 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

జిల్లాలోని చెక్పోస్టులలో సిబ్బంది పహారాతో పకడ్బందీగా 24%ఇ%7 చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్పోస్టను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .

గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. విద్యార్థులు కానీ, పిల్లలు కానీ, తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లయితే వారి యొక్క వివరాలను ఈ నెంబర్కు 8712670523 ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి మరియు ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన,స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాల ని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజా యి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య , ఎస్పి సిఐ రాణా ప్రతాప్, అసిఫాబాద్ టౌన్ సిఐ సతీష్ ,ఎస్సై ప్రవీణ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మంచిర్యాల సివిల్ సప్లయర్స్ విభాగంలో అవకతవకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లాలో సివిల్ సప్లై అధికారులు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు. మంచిర్యాల జిల్లాలో దాదాపు 423 రేషన్ డీలర్ షాపులు ఉన్నాయి. పేద ప్రజలకు బియ్యం సరఫరా చేయడానికి టెండర్ల ప్రక్రియ ప్రభుత్వం చేపడుతుంది. టెండర్లు దక్కించుకున్న రైస్ మిల్ కాంట్రాక్టర్ల యజమానులు అక్రమా లకు పాల్పడుతూ నాణ్యమైన బియ్యాన్ని అందించడం లేదు. సరైన సమ యంలో రేషన్ డీలర్లకు సరఫరా చేయడం లేదు. అవసరమైన నిలువలు ఉన్న అబద్ధాలు చెబుతూ బియ్యాన్ని సరఫరా సక్రమంగా చేయడం లేదు. కొంతమంది రైస్ మిల్ యజమానులు పేదలకు పంచె బియ్యాన్ని రైస్ మిల్లులో సన్నపు బియ్యంగా మార్చి లక్షలు దండుకుంటున్నారు. కొంత మంది అధికారులు రైస్ మిల్ యజమానుల దగ్గర లంచాలు తీసుకుంటున్నట్టు సమాచారం. అత్యంత పేద నిరుపేదలకు అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పంపిణీ చేసే బియ్యాన్ని ప్రజలకు సరైన అయినా సమయంలో పంపిణీ చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 90 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు తెల్ల రేషన్ కార్డు పొంది ఉన్నారు. వీరిలో దాదాపుగా పేద ప్రజలు ప్రభుత్వం అందించే బియ్యంతో మూడు పూటలా కడుపు నింపుకుంటున్నారు. కొంతమంది దళారులు పేద ప్రజల కడుపు మాడడానికి కారణమవుతున్నా రు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో 26 రూపాయలు ఒక కిలో బియ్యానికి ఖర్చు పెడుతున్నారు. ఈ బియ్యంలో పోషక విలువలు అధిక శాతం ఉంటాయి. కొంతమంది రేషన్ షాప్ డీలర్లు లబ్ధిదారుల బియ్యని వారికి అందించకుండా కుట్రపూరితంగా అబద్ధమా మాటలు చెబుతూ దళారులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో రేషన్ బియ్యం పట్టుబడుతూనే ఉన్నాయి. ఎన్ని దాడులు జరిగినా రేషన్ డీలర్లు మరియు దళారులలో మార్పు రావడం లేదు, మార్పు రాకపోగా దళారులు బహిరంగనే ప్రజాప్రతినిధులతో ఈ మధ్యకాలంలో తాండూరు పోలీస్ స్టేషన్ లో దళారులకు పోలీసులకు జరిగిన కమిషన్ ఇస్తున్న ఎందుకు కేసులు పెడుతున్నారు అనే సంభాషణ జరగడం నిదర్శనం. కాసులకు కక్కుర్తి పడి కొంతమంది అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు అండదండలతో రేషన్ బియ్యాన్ని తెలంగాణ పక్క రాష్ట్రాలకు కొన్ని ముఠాలు జార వేస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి వారితోపాటు సివిల్ సప్లై ఉన్నత అధికారులు విస్తృతంగా తనిఖీలు జరిపి దళారులకు పై కఠిన చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిఎస్పి నాయకుడు

**సిర్పూర్,ఏప్రిల్27(నినాదం న్యూస్):**
బిసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల బీఎస్పీ పార్టీ జనరల్ సెక్రెటరీ చారి గోవింద రావు శనివారం కాగాజ్ నగర్ పట్టణ కేంద్రంలో సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విటల్ , గోవిందరావు కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపుకు కృషి చెయ్యాలని ఎమ్మెల్సీ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగపూరి బండు పటేల్,దుర్గం వెంకటేష్,నక్క శంకర్, కమ్రే శంకరయ్య, శ్యామ్ రావు,ఉమ మహేష్ తదితర నాయకులు ఉన్నారు.బి



# రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**
మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలోని పలు ఏరియాలలో రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రాలను ట్రస్టు సెక్రెటరి కొక్కిరాల సత్యపాల్,శ్రీమతి రుక్మిణి లు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బస్టాండ్ వద్ద,మార్కెట్,ఐబిచౌరస్తా,హమాలివాడ,ఓవర్ బ్రిడ్జి,బెల్లంపల్లి చౌరస్తా తదితర ఏరియాల్లో వేసవికాలం సందర్భంగా చలివేంద్రాలను ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(నినాదం న్యూస్) :**
బెల్లంపల్లి పట్టణంలోని అంబెడ్కర్ భవన్‌లో తెలంగాణ మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాలల జెఏసి చైర్మన్ గడమండ్ల చెన్నయ్య,వర్కింగ్ చైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు,గోపాజి రమేష్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంబాల రాజేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కమిటి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు తమ పూర్తి మద్దతు ప్రకటించింది.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనను భారీ మెజారితో గెలిపించాలని తీర్మానం చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలల జెఏసి జాతీయ కార్యదర్శి దమ్మ నారాయణ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్,రాష్ట్ర అధికార ప్రతినిధి భూపెల్లి మల్లయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలెం చిన్నయ్య,మంచిర్యాల కార్యదర్శి పైడిమల్ల చంద్ర శేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల గోపి,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి ప్రతాప్,పట్టణ కార్యదర్శి సోగాల రవి కుమార్,పట్టణ గౌరవ అధ్యక్షులు సుంకిత సమ్మయ్య,నంది కొమురయ్య,పట్టణ గౌరవ సలహాదారులు సుగాసి కృష్ణ,ఓరం రాజ నర్సు,పట్టణ ఉపాధ్యక్షులు బట్టల రమేష్ పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎజిపిగా చొప్పదండి శ్రీనివాస్ నియామకం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(నినాదం న్యూస్):**



బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పేరుపొందిన చొప్పదండి శ్రీనివాస్ ను బెల్లంపల్లి కోర్టులో అసిస్టెంట్ గవ ర్నమెంట్ ప్లీడర్ గా ప్రభుత్వం నియమిం చింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎజిపి మాట్లాడుతు బెల్లంపల్లి కోర్టులో సీనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తన్న తనను ప్రభుత్వం గుర్తించి ఎజిపి గా అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా తనకు ఇచ్చిన అవకాశాన్ని,బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గోపి కిషన్ సింగ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్, న్యాయవాదులు రాము,బాలకృష్ణ,గోలి శ్రీనివాస్,కె రాజేష్,ఎస్ వి నరసింహారావు,సునీల్ కుమార్,చేను రవి కుమార్,సౌమ్య పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ రెండు ఒక్కటే..

**-కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రావాలి**

**-పెద్దపెల్లి ఎంపీగా వంశీని గెలిపిద్దాం.**

**- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వివరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం ముత్తారం మండల మచ్చుపేట, మైదబండ, పోతారం, హరిపురం, కేశనపల్లి, ముత్తారం, ఓడేడు గ్రామాల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 10 ఏండ్ల కాలంలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ కలిసిదేశ, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదనిమాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు గొంతు చించుకుంటున్నారని, పదేళ్ల కాలంలో వారిచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ అమలు చేస్తుందని, రూ. లక్షల రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ముత్తారం మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా దాదాపు 8 కోట్ల సీసీ రోడ్డు నిర్మించామని, మచ్చపేట నుంచి బాహాూగుల్ల గుట్ట వరకు సిసి రోడ్డు వేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలకు జూన్ లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి పేద వారికి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అలాగే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న నిరుద్యోగులకు, విద్యావంతులు, పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ గల్లీలో... ఢిల్లీలో దోస్తానా చేస్తున్నాయని, రెండు ఒక్కటేనన్నారు. పదేళ్లు ఇక్కడా, అక్కడ అధికారంలో ఉండి పేద ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. నిత్యవసర సరుకుల, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో కేంద్రంలో బీజేపీ పేదల నడ్డి విరిస్తే.. అవినీతి అక్రమాలతో రాష్ట్రంలో బీఆర్ఎస్ తెలంగాణ అప్పుల పాలు చేసిందన్నారు. గత ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించిన విధంగా మంథని నియోజకవర్గ ప్రజలు పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను ఆదరించి ఆ శీ ర్వ ది ం చా ల న్నా ర ు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిషన్ల కక్కుర్తి వల్లే కూలిన వంతెన



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** ఓడేడు మానేరు పై నిర్మిస్తున్న వంతెన గ్యాడర్లు గాలికే కూలిపోవడం. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమైనని. కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతకు తిలోదాకాలు ఇవ్వడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. మంత్రి గ్రామ సమీపంలో ఉన్న వంతెనను శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ స్ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డము పెట్టుకొని ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారన్నారు. కాంట్రాక్టర్ ని బెదిరించి నాణ్యత లేకుండా వంతెనను నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని నడిరోడ్డు పైనే మర్డర్లు చేశారన్నారు.అక్కడ కాళేశ్వరం ప్రాజెక్టు, ఇక్కడ ఓడేడు బ్రిడ్జి గ్యాడర్లు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధత, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నాయకుల కమిషన్ల కక్కుర్తి వల్లే కూలాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, ఓడేడు బ్రిడ్జి గ్యాడర్లు గత ప్రభుత్వం పనితీరుకు నిదర్శనంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, మహిళ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, యువజన మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు తుటి రజిత రఫీ,సిరికొండ బక్కారావు, తాటిపాముల వకుళారాణి శంకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి



**మంథని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్)** ఎంపీ ఎన్నికల పర్యటనలో భాగంగా మండలానికి వచ్చిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణలకు ముత్తారం మండల జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వినతి పత్రాన్ని సమర్పించారు. దరియాపూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ (143)లో ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయించాలనీ మంత్రిని కోరారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులు బగ్గని రవీందర్, బయ్యు లక్ష్మణ్, దేవరనేని శ్రీధర్ రావు, గడ్డం శ్రీధర్, పోలం చిరంజీవి, రామంచ మహేందర్,ఐలి సంతోష్, షేరు కొఠి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మంథని ఏప్రిల్ 27( నినాదం న్యూస్):** ముత్తారం మండల హరిపురం మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరిపురం గ్రామానికి వచ్చిన సందర్భంగా మాజీ సర్పంచ్ పార్టీలో చేరగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ ల తో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మ వార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసం తోషాలతో సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలంకనుకులగ్రామంలో నూ తనంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవతలు అయి న శ్రీలక్ష్మి,భూలక్ష్మిసమేత నాభిశిల(బొడ్రాయి) వి గ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పా ల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు మినుపాల ప్రకాష్ రావు,దామోదర్ రావు, అర్జున్ రావు,మీస సత్యనారాయణ కార్యకర్త లు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి



**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మం డలం నర్సపూర్ గ్రా మానికి చెంది న యాదగిరి శ్రీని వాస్ (45) అనే వ్యక్తి చికిత్స పొం దుతూ శనివారం మృతి చెందాడు.ఎస్సై శ్రీధర్, కుటుంబ సభ్యులు తెలిపిన వి వరాలు ప్రకారం శ్రీనివాస్కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడు.మద్యానికి బానిసైన శ్రీనివాస్ ఈ నెల 20న మద్యం తాగి రాత్రి ఇంటికి రాగా మ ద్యం మత్తులో తూలి క్రింద పడ్డాడు.గమనించి న కుటుంబ సభ్యులు ఇంట్లోకి తీసుకెళ్లి పడుకోబెట్టగా మరుసటి రోజు వాంతులు కావడంతో క రీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అ క్కడనుండి మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రి తరలించగా వైద్యులు పరిశీలించి వెన్నె ముక కు దెబ్బతగిలి మెడనరాలు పాడై పోయా యని,బ్రతకడం కష్టమని తెలుపగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోనట్లు ఎ స్ఐ తెలిపారు.

# ఆరు గ్యారంటీలతో తెలంగాణలో పాంచ్ న్యాయ్‌తో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది

**-కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సామాన్యులకు అందుబాటు ధరలో నిత్యవసరాలు**

**-దళిత గిరిజన రాష్ట్ర పతులను చులకన చేసిన మూర్ఖుడు మోదీ**

**-తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే హామీలు అమలు చేసింది**

**-ఆ దమ్ము ఏ పార్టీకి లేదు?**

**-కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు**

**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ):** నాలుగు నెలల క్రితం బీఆర్ఎస్ హటావో తెలంగాణ బచావో అనే నినాదంతో ముందుకు వచ్చి బీఆర్ఎస్ ను బొంద పెట్టారని, ఇక మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హటావో భారత్ బచావో నినాదంతో బిజెపిని తుంగలో తొక్కాలని



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల లోపే ఆరు గారంటీల్లో ఒకటి మినహా అన్నింటిని అమలు చేసిందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అత్యవసర వస్తువులు, పెట్రోల్ ధరలు తగ్గి సామాన్యులకు సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండల కేంద్రాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ఎంతో విలువ ఇచ్చి అద్భుతమైన రాజ్యాంగాన్ని రాసే అవకాశం కల్పించిందని, బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచనలో ఉందని విమర్శించారు. ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను, గిరిజన వర్గానికి చెందిన మహిళా రాష్ట్రపతి గుడ్ ముర్మును అవమానపరిచిన బిజెపి పాలకులు వారి అహంకారాన్ని చాటుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఒక అబద్ధాల కోరని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం ప్రజలను డబుల్ అబద్ధాలకోరు అని ఎద్దేవా చేశారు. బిజెపి, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఏనాడైనా నీకు అందుబాటులో ఉన్నారా అని, గతంలో వేములవాడ ఎమ్మెల్యేగా పనిచేసిన చల్లమనేని రెండు రోజులు నియోజకవర్గంలో ఉంటే రెండు నెలలు విదేశాల్లో తిరిగే వారని గుర్తు చేశారు. బిజెపి ఎంపీ చదువు రాని చవట అని, చదువుతోపాటు సంస్కారం లేని దద్దమ్మ అని విమర్శించారు. ఆయన కూడా ఏదేల కాలంలో ఏనాడైనా ప్రాంతానికి వచ్చే, మీతో కలిసారా అని ప్రజలను ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల లోపే సుమారు అన్ని హామీలను అమలు చేసిందని, ఆగస్టు 15 లోపు పెద్దలకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు, వర్షాకాలంలో వరి రైతులకు బోనస్ ఇచ్చి తీరుతుందని హామీ ఇచ్చారు. నాలుగు నెలల్లో ఎన్నికల హామీలను నెరవేట్ చేద్దాము ఒక కాంగ్రెస్ మినహా ఏ పార్టీకి లేదని స్పష్టం చేశారు. వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు నా తండ్రి జగపతిరావు సుపరిచితుడు అని, ఆయన కొడుకుగా మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించి ఒక్కసారి ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపించాలని కోరారు. పొన్నం ప్రభాకరన్న, ఆది శ్రీనన్నలను స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని స్పష్టం చేశారు.

# ఎంపీ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశించిన వారికి ఎంఐఎం మద్దతు

**-అధినేత అసదుద్దీన్ గెలుపు కోసం హైదరాబాద్ లో ప్రచారం నిర్వహించిన అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ):** ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ఎవరికి ఆదేశిస్తే వారికే ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా శాఖ మద్దతు నిస్తుందని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ సూచనల మేరకు అమెరికా పర్యటన అర్ధాంతరంగా ముగించుకొని గులాం అహ్మద్



హైదరాబాద్ తిరిగి వచ్చారు. శుక్రవారం ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని మర్యాద పూర్వకంగా కలిశారు. గత రెండు రోజుల నుంచి అసదుద్దీన్ ఒవైసీ గెలుపు కోసం హైదరాబాద్ యాఖుత్ పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, కరీంనగర్ జిల్లా ఎంఐఎం ఇంచార్జి యాసర్ అర్ఫాత్, నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీతో కలిసి గులాం అహ్మద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ,ఎంపీ ఎన్నికల అంశంపై తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ తో మాట్లాడడం జరిగిందని ఎవరికి మద్దతునివ్వాలో అనే విషయం త్వరలో చెబుతామని తమ అధినేత చెప్పారన్నారు. అధిష్టానం ఆదేశించిన వారికి తమ మద్దతు ఎన్నికల్లో ఉంటుందన్నారు. దేశంలో రాష్ట్రంలో మతతత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య బద్ధమైన పాలన అందించే వారికే తమ పార్టీ మద్దతు ఉంటుందని చెప్పారు మతతత్వ పాలనకు వ్యతిరేకంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఎంఐఎం పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# జమ్మికుంటలో పకడ్బందీగా వాహన తనిఖీలు

**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం వీణవంక రోడ్డులో పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఇందులో ఎవరికి ఎలాంటి మినాయింపు లేదని చట్టం దృష్టిలో అందరూ సమానమే అని ఆయన అన్నారు. వాహన



తనిఖీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి వాహనాన్ని సైతం పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎస్సై రాజేష్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి కానిస్టేబుల్ మదన్ గోపి హోంగార్డులు తదితరులు ఉన్నారు.

# బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**-దొరల బిడ్డను కాదు బీసీ బిడ్డను గెలిపిద్దాం**



కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా బరిలో ఉన్న బీసీ బిడ్డ బండి సంజయ్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. శనివారం బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ బడుగు బలహీన వర్గాల వ్యక్తి అని ధర్మం కోసం దేశం కోసం పోరాటం చేస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి విజయం సాధించిన మొనగాడు అని కొనియాడాడు, ఇప్పుడు జరుగుతున్న ధర్మ యుద్ధంలో బండి సంజయ్ కోసం ప్రతి కార్యకర్త, ప్రతి గడప తట్టి బండి సంజయ్ గెలుపు కొరకు ఒక సైనికుడిలా పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మన సంక్షేమాన్ని మనమే దూరం చేసుకున్న వాళ్ళం అవుతామని దేశానికి నరేంద్ర మోడీ కరీంనగర్ కు బండి సంజయ్ అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, హుజురాబాద్ అసెంబ్లీ ప్రబారి పెసరు రామచంద్రారెడ్డి, కర్ర సంజీవరెడ్డి, లింగంపల్లి శంకర్, ఎస్ సంతోష్, ఆకుల రాజేందర్, ఇల్లందుల రాజమల్లు, ఆకుల రమేష్, రావుల సంపత్, వీరగోని రాజన్న, స్వరూప రాణి, పుల్లూరు ఈశ్వర్, రాముడు సురేందర్ రెడ్డి అనేక మంది బూతు అధ్యక్షులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి భారీగా చేరికలు

**హాజరైన బిజెపి రాష్ట్ర నాయకురాలు రాణి రుద్రమ**



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ లో బిజెపి పార్టీ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ఎస్ పార్టీ నుంచి కార్యకర్తలు భారీగా వచ్చి చేరారు. బిజెపి జిల్లా నాయకులు ఐదిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన చేరికల కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు రాణి రుద్రమ,బిజెపి పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో బిజెపిలోకి ఇతర పార్టీల నుంచి నాయకుల చేరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకురాలు రాణి రుద్రమ మాట్లాడుతూ బీజేపీతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని బిజెపి పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే భారీగా మార్పులు జరుగుతాయని ఆమె అన్నారు మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఐదిండ్ల శ్రీనివాస్,ఫరూక్, గాల్ రెడ్డి, బ్రహ్మయ్య, మహానంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గుండెచప్పుడు బీఆర్ఎస్

**నూతనకల్ ఏప్రిల్ 27నినాదం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ 24 వ ఏట అడుగు పెట్టిన సందర్భంగా శనివారం ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు మున్నమల్లయ్య పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందన్నారు. శ్రామిక, కర్షకులు బడుగు బలహీన వర్గాలు వారి అభివృద్ధి కోసం పార్టీ పోరాటం కొనసాగి స్తుందని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్ ,తిరుమల రావు, అధికార ప్రతినిధి విద్యాసాగర్, విజయ్‌కుమార్ ,మల్లికార్జున్ పాల్గొన్నారు.

# బొల్లి స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రచారం



**ధర్మారం ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఈ రోజు పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి, ఆధ్వర్యంలోనియోజకవర్గంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కాంగ్రేస్ సేవాదళ్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ నిలకంటేఅశ్వర్ ముఖ్య అతిధిగా పాల్గొని కాంగ్రేస్ ప్రవేశ పెట్టిన పలు గ్యారంటీ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్థి గడ్డం వంశీ చేతి గుర్తు కి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఇట్టి కార్యక్రమంలోరాష్ట్ర మహిళ సేవాదళ్ చీఫ్ ఆర్గనైసోర్ భవాని త్రివేది . రాష్ట్ర కార్యదర్శి దుర్గ బాయ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి కాంగ్రేస్ సేవాదళ్ పెద్దపెల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్. కుమారస్వామి (న్యాయ వాది) .అలాగే దర్మపురి నియోజకవర్గ ప్రెసిడెంట్ చొప్పదండి చంద్రయ్య మరియు మంచిర్యాల జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు ఆఫీజ్ మరియుసేవాదళ్ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమా చెప్పండి

**-ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వెంకట్ రెడ్డి నాకే రాయబారం పంపాడు**

**-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెడితేనే పథకాలు అమలు అవుతాయి**

**-బీఆర్ఎస్ నాయకులంతా ముమ్మాటికి ప్రజల పని మనుషులమే**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్ ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం ఆగస్టు 15 తేదీలోపు 6 గ్యారంటీలు అమలు చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఏ పద్ధతిలో రాజీనామా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని, హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయించడానికి సిద్ధమా అని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి కాగానే అహంకారం పెరిగిందని, మంత్రి హెూదాలో కాకుండా మూరు?డిలా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సబ్జెక్టు లేని సన్నాసి ఎవరన్నా ఉన్నారంటే అది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక జోకర్ బ్రోకర్ తాగుబోతు అని అన్నారు. హౌలా పనులు హవాలా దందాలకు కెరఫ్ అడ్రస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాటను తప్పారని మరోసారి ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పడంతో ప్రజల తరఫున హరీష్ రావు నిలబడి ఆగస్టు 15లోగా గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమని అమర వీరుల స్తూపం వద్ద రాజీనామా లేక ఇచ్చారని అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా చేయడానికి సిద్ధమా అని సవాల్ విసరడంలో తప్పేమిటని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నిజంగా ఆరు గ్యారంటీలు అమలు చేసే సత్తా ఉంటే సవాళ్లు ఎందుకు స్వీకరించలేదో చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుబంధు పేరిట ముఖ్యమంత్రి మోసం చేశారని, మిగిలిన గ్యారెంటీ ల విషయంలో కూడా ఆడపడుచులతోపాటు నిరుద్యోగులను తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వద్ద 22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని కెసిఆర్ తో మాట్లాడితే తానే ముఖ్యమంత్రి అవుతానని ఒక వ్యక్తితో స్వయంగా తనకే రాయబారం పంపారని అన్నారు. అయినప్పటికీ ఆయన మాటలను పట్టించుకోలేదని ఆయన పూటకో మాట మాట్లాడతారని తెలిసి ఆ మాటను పరిగణలోకి తీసుకోలేదు అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయనను ఆసుపత్రిలో చూపించాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడితేనే మిగిలిన గ్యారంటీలు అమలు అవుతాయి అన్నారు. హరీష్ రావు ను చూసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనిచేయడం నేర్చుకోవాలని హితువు పలికారు. బీఆర్ఎస్ నాయకులంతా పార్టీతోపాటు ప్రజలకు ముమ్మాటికి పని మనుషులమేనని ఆయన అన్నారు. మరి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓనరా చెప్పాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా ఉండి కెసిఆర్ అమలు చేసిన రోడ్లను రద్దు చేస్తూ రావడమేనా అభివృద్ధి అంటే అని ఆయాన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిల్ రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ ఎంపీపీ రాణి-సురేందర్ రెడ్డి పిఎసిఎస్ కొండల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 30న జమ్మికుంటకు ముఖ్యమంత్రి రాక



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిమిత్తం జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానానికి ఈనెల 30న రానున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ శనివారం జమ్మికుంట లోని డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బహిరంగ సభ ప్రధాన వేదిక తో పాటు కార్యకర్తలు కూర్చోవడానికి అవసం ౕమైన గ్యాలరీల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా ముఖ్యమంత్రి హెూదాలో జమ్మికుంట కు రేవంత్ రెడ్డి రానున్నారని, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని వివిధ గ్రామాల నుండి వచ్చే కార్యకర్తలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా త్రాగునీటి వసతి, వైద్య సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు

# దీప దాస్ మున్షికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఇంటికి విచ్చేస్తున్న సందర్భంగా గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ దగ్గర తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ శ్రీమతి దీప దాస్ మున్షి తో పాటు ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి ప్రభుత్వ సలహాదారులు హర్కల వేణుగోపాల్ రావు, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిర శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని ఘనంగా స్వాగతం పలికిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఇంటికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర గురు సతీమణి ఠాగూర్ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# దీప దాస్ మున్షిని మర్యాదపురకంగా కలిసిన పొన్నం...!

## -కాంగ్రెస్ నాయకులు పొన్నం లక్ష్మణ్ గౌడ్



**గోదావరిఖని ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఇంటికి విచ్చేసిన సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం లక్ష్మణ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# మున్నీ బార్ అండ్ రెస్టారెంట్‌లో చోరీ

**సిర్పూర్, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కాగజ్నగర్ పట్టణంలో ని మున్ని భార్ అండ్ రెస్టారెంట్లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పై కప్పును తొలగించి అందులోకి చొరబడి కౌంటర్లో ఉన్న మూడు లక్షల రూపాయలు నగదు దొంగలించారు. శనివారం బార్ తెరిచేందుకు వచ్చిన యజమాని కాకోల్లు వేణు గోపాల్ దొంగతనం జరిగినట్టు గ్రహించి స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేసారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ తుత్తూరు శంకరయ్య, ఎస్ఐ అంజయ్య ధర్యాప్తు ప్రారభించారు. డాగ్ స్వాడ్, ఫింగర్ ప్రింట్ నిపుణులను పిలిపించి ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. సీసీ ఫుటేజ్ లో రికార్డ్ అయిన విజ్యువల్స్ ఆధారంగా దొంగ వివరాలను సేకరించే పనిలో ఉన్నట్లు సీఐ తెలిపారు. బార్ యజమాని కాకోల్లు వేణు గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# రంగారెడ్డి జిల్లాలో భానుడి ఉగ్రరూపం

**మహేశ్వరం, ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** పెరుగుతున్న ఎండలు దడ పుట్టిస్తున్నాయి. గరిష్ఠ స్థాయికి చేరిన ఉష్ణోగ్రతలతో జనం అల్లాడిపోతున్నారు. పశు, పక్షాదులు తల్లడిల్లి పోతున్నాయని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూ దు చౌహాన్ రంగారెడ్డి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి టైగర్ పాండు తో అన్నారు. శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ మీసేవ భానుడి భగభగ లకు జనం విలవిలలాడారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత పెరగగా మధ్యాహ్నం వరకు మండిపోయింది. వివిధ పనుల కోసం బయటకు వచ్చిన జనం ఎండ నుంచి తలదాచుకునేందుకు నానా తిప్పలు పడాల్సి వచ్చింది. మధ్యాహ్నం వేళ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ మీసేవ కేంద్రాల వద్ద ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ళు, వీధులు కర్ఫ్యూను తలపించాయి. పలు కాలనీ ప్రాంతాల్లో ఎండ తీవ్రత మరింతగా పెరిగింది.

## ఆరూరి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి.. కట్ట గాని శ్రీకాంత్ గౌడ్...



**పరకాల ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరురి రమేష్ ను అధికమేజార్టీతో గెలిపించేందుకు బిజెపి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి అని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట గాని శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.. శనివారం నడి కూడ మండలం వరి కోల్ గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి ఆరు వి రమేష్ గెలుపుకై గ్రామంలో గడపగడపకు డోర్ పోస్టర్ల అతికిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గ్రామాలలో అవగాహన కల్పించేందుకుప్రతి కార్యకర్త కంకణబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రతి బూతులో 370 ఓటు తగ్గకుండా, బిజెపికి 60 శాతం ఓట్లు వేయించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 7వ బూత్ తాళ్ళపెల్లి హరిక్రిష్ణ గౌడ్ , కో-ఆర్డినేటర్ బోల్ల చంద్రకుమార్, 5వ బూత్ జవాజి శ్రీకాంత్, గ్రామ శక్తికేంద్ర ఇంచార్జి రమేష్, శివాజీ రాజ్ కుమార్. బోల్ల అఖిల్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## కార్మిక చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బిజెపిని ఓడిద్దాం

### మేడే వేడుకలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు

### ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్



**కేసముద్రం ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** కార్మికులు సాధించుకున్న చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బిజెపిని ఓడిద్దామని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 138వ మేడే వేడుకలను జయప్రదం చేయాలని అన్నారు. సంఘటిత, అసంఘటితరంగా కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమతమవుతున్నా రన్నారు. కార్మిక హక్కులను, చట్టాలను అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని ఆ చట్టాలను సంస్కరణ పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. కార్మికులు విరోచిత పోరాటం ద్వారా, అనేక త్యాగాలు చేయడం వలన 8 గంటల పని దినాలను సాధించుకోవడం జరిగిందని, కార్మిక అమరవీరుల త్యాగాలను కించపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే, రక్షణ, బీమా తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్, పెట్టుబడుదారులకు అమ్మడం సిగ్గుచేటు అన్నారు. దేశ ప్రజలకు చెందాల్సిన సహజ సంపదను ఒక్క శాతం ఉన్న ధనవంతులకు అప్పజెప్పడం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పును పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ కి ఆదాయం సమకూర్చడంలో కార్మికులకు పాత్ర కీలకమైంది అన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పని చేస్తున్న కాంట్రాక్ట్. ఔట్సోర్సింగ్, హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని, కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు .రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



**కేసముద్రం ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంటరీ సన్నాహ సమావేశం జరిగింది. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి జిల్లా అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిపాల్గొన్నారు. మొన్న జరిగినటువంటి జన జాతర సభలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సభా అనంతరం పూర్తిస్థాయి నమ్మకంతో కొంత మంది పార్టీలో చేరేమన్నారు ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధిలో భాగమైతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అయినటువంటి బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ యొక్క ప్రచార కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో తండాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు , మాట ఇచ్చిన విధంగా ఏదైతే తుక్కుగూడలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను కాం గ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజల్లో ఎంతో గొప్ప ఆదరణను పొందిం దని హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల నిరుపేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు, ఏదైతే పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కష్టపడి, అహర్నిశలు పనిచసి ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా, ప్రతి ఒక్క ఎంపీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరారు. ఈ యొక్క మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఎంపీ బలరాం నాయక్ ని బారి మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా ఈ యొక్క గెలుపును సోనియా గాంధీ కి మరియు రేవంత్ రెడ్డి కి రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని అక్కడ ఉన్నటువంటి నాయకులను కార్యకర్తలను మరియు ప్రచారంలో పాల్గొన్నటువంటి మహిళల ను కోరారు. దేశంలో బిజెపి మత రాజకీయా లను విద్వేష మతకల్లోలాలను సృష్టిస్తూ దేశ ప్రజల మీద భారం విధిస్తూ నిరుద్యోగ యువతను మరింత అతలాకుతలం చేస్తూ వారి యొక్క కక్షపూరితమైన రాజకీయాలకు తగిన బుద్ధి గుణపాఠం, చెప్పి ఆ పార్టీనీ భూస్థాపితం చేయాలని వ్యాఖ్యానించారు. ఏ ఒక్క నాయకుడైనా కార్యకర్త అయినా సరే పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే మాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారికి మంచి స్థానం దక్కుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు అలాగే మండల నాయకులు మండల యూత్ నాయకులు గ్రామ నాయకులు మహిళా మణులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,మాజీ జడ్పిటిసి లు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మే డే ను జయప్రదం చేయాలి.. మే డే వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**పరకాల ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట 138 వ మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని మే డే వాల్ పోస్టర్ ఏఐటీయూసీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అణగదొక్కుతున్నాయని అన్నారు. హక్కులను కాలరాస్తూ ఉన్నత వర్గాలకు లబ్ధి చేకూర్చేలా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి. జిల్లా నాయకులు రాములు .డివిజన్ నాయకులు అశోక్. మార్కెట్ నాయకులు ఐలయ్య శంకర్ .రాజయ్య .యాదగిరి. రవి .భద్రయ్య. రాజేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ షో విజయవంతం చేయాలి.. మాజీ ఎమ్మెల్యే చల్లా...



**పరకాల ఏప్రిల్ 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈనెల 28న హనుమకొండలో సాయంత్రం రోడ్ షో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ రోడ్ షో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన నున్నారు అని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం పరిధిలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరకాల మాజీ శాసనసభ్యులు ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.

# యశోద హాస్పిటల్‌లో అత్యాధునిక డావిన్సీ ఎక్స్ఐ రోబోటిక్ సర్జికల్ సిస్టం

### సర్జికల్ గ్యాస్ట్రో స్పెషలిస్ట్ డాక్టర్ కోన లక్ష్మీ కుమారి




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం న్యూస్):** హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో ఇప్పుడు అత్యాధునిక డావిన్సీ ఎక్స్ఐ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది అని కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, మినిమల్ యాక్సెస్ జిఐ సర్జన్, మెటబాలిక్, బారియాట్రిక్ సర్జన్ నిపుణులు డాక్టర్ కోన లక్ష్మీ కుమారి అన్నారు. హనుమకొండ లో ఒక హొటల్ యందు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోన లక్ష్మీ కుమారి మాట్లాడుతూ ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స ఫలితాలను మెరుగుపరచడానికి రూపొందించబడిన డావిన్సీ ఎక్స్ఐ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ విశేషమైన పురోగతిని అందిస్తుందని అన్నారు. సాంప్రదాయ ఓపెన్ సర్జరీ లేదా లాపరోస్కోపిక్ విధానాలతో పోలిస్తే, ఈ వినూత్న వ్యవస్థ అనేక ప్రయోజనాలను అందిచి, రోగులకు వేగంగా కోలుకునేలా చేస్తుందని తెలిపారు.డావిన్సీ ఎక్స్ఐ వ్యవస్థ యొక్క అత్యంత ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి సర్జన్ చేతి ప్రకంపనలను తొలగించే సామర్థ్యం. ఇది సున్నితమైన, క్లిష్టమైన సర్జరీల సమయంలో అత్యంత ఖచ్చితత్వంతో ఎటువంటి ఆటంకం లేకుండా సర్జన్ యొక్క నిర్దేశకత్వంలో పనిచేస్తుందని, సాంప్రదాయ ఓపెన్ సర్జరీలలో తరచుగా పెద్ద కోతలు అవసరమవుతాయి. లాపరోస్కోపిక్ సర్జరీలలో అనేక చిన్న కోతలు చేయాల్సి వస్తుంది కానీ డావిన్సీ ఎక్స్ఐ వ్యవస్థ కనిష్ట కోతలతో శస్త్రచికిత్సలు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ చిన్న కోతలు చుట్టుపక్కల కణజాలాలకు , అవయవాలకు జరిగే గాయాల్ని తరిస్తాయి. ఫలితంగా రోగులకు నొప్పి , మచ్చలు తగ్గుతాయి అని తెలిపారు.